

సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి


ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్


ఏవీవీ విద్యార్థులతో భుజేందర్‌రెడ్డి

కేయూ క్యాంపస్: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవటంతో పాటు జాతీయ భావం పెంపొందించుకోవాలని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులతో సోమవారం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవాలన్నారు.

యువతలో దేశభక్తిని పెంపొందించాలి

రామన్నపేట: యువతలో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించాలని ఏవీవీ కళాశాల ప్రిన్సిపాల్ భుజేందర్‌రెడ్డి అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ కొడిమాల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో వలంటీర్లు జయజ్ఞ, కార్తికేయ, ఉమేష్, శ్రీదేవి, శివాని, రోహన్, అశోక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

జాతీయ జెండా ఎగురవేయాలి


హనుమకొండలో పర్యటిస్తున్న రాకేష్‌రెడ్డి


జెండాలను చూపుతున్న ప్రదీప్‌రావు, నాయకులు

హన్మకొండ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటా తిరంగా జెండా కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని పలు వీధుల్లో తిరుగుతూ జాతీయ జెండాలను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బైరి శ్రావణ్, నాయకులు అనురాధ, నిరంజన్, గౌరీశంకర్, అనిల్ యాదవ్, శ్రావణ్ యాదవ్, గోపికృష్ణ, రాజు, సతీష్ పాల్గొన్నారు.

ఐక్యతకు నిదర్శనం

ఖిలా వరంగల్: ప్రతిఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి ఐక్యతను చాటిచెప్పాలని బీజేపీ రాష్ట్ర నేత, అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పిలుపునిచ్చారు. వరంగల్ పలు డివిజన్లలోని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో బాకం హరిశంకర్, రత్నం కృష్ణ కిషోర్, తాబేటి వెంకట్, మార్టిన్ లూథర్, కోమాకుల నాగరాజు, మంతెన అమరీష్, వెంకటేష్, అజయ్ పాల్గొన్నారు.

సైకిల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ర్యాలీ

విద్యారణ్యపురి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రతీ ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేద్దామని హనుమకొండలో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు అన్నారు. భరత జాతి గౌరవం, ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని ప్రజలకు అవగాహన కల్పిస్తూ జాతీయ జెండాలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ: మాస శివరాత్రిని పురస్కరించుకొని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మహాన్యాస పూర్వక ఏకదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. యాగశాలలో గణపతి హోమం, రుద్ర హోమం, నిర్వహించారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో అన్నాభిషేకం

వరంగల్: మాస శివరాత్రిని పురస్కరించుకొని వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో పరమ శివుడికి సోమవారం అభిషేకం, అర్చనలు, గణపతి, రుద్ర, నవగ్రహ, మహాలక్ష్మి, హనుమాన్ హోమం నిర్వహించారు. అనంతరం శివుడికి అన్నాభిషేకం, అన్నపూజ అన్నప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమాల్లో శ్రీరాముల పెద్దన్న, పుష్పలీల, ఆడెపు మహేందర్, రమ్య, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి పాల్గొన్నారు.

పద్మాక్షిదేవి అమ్మవారికి లక్ష గాజుల అర్చన

హన్మకొండ కల్చరల్: అధిక శ్రావణ మాసం బహుళ త్రయోదశిని పురస్కరించుకుని హనుమకొండలోని హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో సోమవారం పద్మాక్షిదేవి అమ్మవారికి లక్ష గాజుల అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బ్లాస్టింగ్‌లతో జనం బెంబేలు

హన్మకొండ: హనుమకొండ నగర నడిబొడ్డున ఇష్టానుసారంగా రాత్రింబవళ్లు బ్లాస్టింగ్ జరుపుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని నగరవాసులు ఆరోపిస్తున్నారు. నక్కలగుట్టలోని నీటిపారుదల శాఖ కార్యాలయానికి ఆనుకుని ఉన్న నందన గార్డెన్స్ స్థలంలో మల్టీప్లెక్స్, షాపింగ్‌మాల్ నిర్మాణం చేపట్టారు. ఆ స్థలంలో సెల్లార్ల నిర్మాణానికి భూమిని తవ్వుతూ.. బండరాళ్లు రావడంతో పాటు భూమి దృఢంగా ఉండడంతో బ్లాస్టింగ్‌తో పగలగొడుతున్నారు. నివాసగృహాల మధ్య రాత్రి, పగలు తేడా లేకుండా పేలుళ్లు జరుపుతుండడంతో ఇళ్ల గోడలు బీటలు వారుతున్నాయని, ఇళ్ల పైకప్పులు, స్లాబ్‌లు నెర్రలు బారున్నాయని స్థానికులు వాపోతున్నారు. మల్టీప్లెక్స్ కడుతున్న ప్రాంతాన్ని పక్కనే ఉన్న స్వర్ణవిహార్ అపార్ట్‌మెంట్, ఇతర గృహాలను అపార్ట్‌మెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రెంటాల కేశవరెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు సోమవారం పరిశీలించారు. బీటలు వారిన గోడలను, పగిలిన శ్లాబ్‌లను, కూలిన నీటిపారుదల శాఖ ప్రహరీని పరిశీలించారు. బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వర్ణ విహార అపార్ట్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు రామారావు, ప్రధాన కార్యదర్శి జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ పేలుళ్లను చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

ఆర్ట్స్ కళాశాలలో వాటర్ ఫౌంటెన్ ప్రారంభం



కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కుడా నిధులతో నిర్మించిన వాటర్ ఫౌంటెన్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్యతో కలిసి కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ సోమవారం ప్రారంభించారు. వాటర్ ఫౌంటెన్, సుందరీకరణతో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం మరింతగా శోభాయమానంగా మారిందని ప్రిన్సిపాల్ అయిలయ్య తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హనుమంతు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ నర్సింహరావు, అధ్యాపకులు డాక్టర్ సదాశివ్, గిరిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్‌పై మెప్మా కాంట్రాక్టు సిబ్బంది హర్షం



వరంగల్ అర్బన్: రెగ్యులరైజేషన్‌పై మెప్మా కాంట్రాక్టు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈమేరకు బల్దియా ఆవరణలో నగర మేయర్ గుండు సుధారాణి, మెప్మా టీఎంసీ రమేష్, సీఓలు సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. 25 మంది డీఎంసీలు, టీఎంసీలు, సీఓలకు ఉద్యోగ భద్రత కల్పించడంపై ఆనందం వ్యక్తం చేశారు.

మరో రైతాంగ పోరాటానికి సిద్ధం కావాలి



న్యూశాయంపేట: వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి మరో రైతాంగ పోరాటానికి సిద్ధం కావాలని హనుమకొండ కిసాన్ సంయుక్త మోర్చా పిలుపునిచ్చింది. హనుమకొండలోని తెలంగాణ రాష్ట్ర రైతు సమితి జిల్లా కార్యాలయంలో రాష్ట్ర నేత ఎస్‌రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 26న జిల్లా సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సదస్సుకు అన్ని రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ట్రేడ్ యూనియన్ల నాయకులను ఆహ్వానించాలని తీర్మానించారు. చుక్కయ్య, మనోహరరావు, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్



వరంగల్ క్రైం: టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పులి రమేష్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి మొక్క అందించారు.

నేడు నాటిక ప్రదర్శన

హన్మకొండ కల్చరల్: వరంగల్ ఓరుగల్లు శారదా నాట్యమండలి ఆధ్వర్యంలో ఫ్రీడమ్ ఫైటర్ నీరా ఆర్య నాటికను మంగళవారం సాయంత్రం పోతన విజ్ఞాన పీఠంలో ప్రదర్శించనున్నట్లు నాట్యమండలి అధ్యక్షుడు జేఎస్.శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.





మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


హసన్‌పర్తి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. అలాగే, మండల కేంద్రానికి చెందిన శీలం రాణికి విడుదలైన రూ.లక్ష విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని రాజరాజేశ్వస్వామి దేవస్థాన అభివృద్ధి పనులను ప్రారంభించారు.

మున్నూరుకాపు సంఘం భవనానికి నిధులు మంజూరు

వరంగల్: నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లి గ్రామంలో నిర్మించనున్న మున్నూరుకాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నుంచి రూ.5 లక్షలను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కేటాయించారు. ఈమేరకు హనుమకొండలోని తన స్వగృహంలో నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను సంఘం అధ్యక్షుడు ఇట్యాల హరికృష్ణకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ కమ్యూనిటీ భవనానికి రూ.5లక్షలు, పైడిపల్లిలో హిందూ శ్మశానవాటిక నిర్మాణానికి రూ.10 లక్షల నిధులను ఎమ్మెల్యే కేటాయించారని వివరించారు. భిక్షపతి, రమేష్, కిషన్, రంజిత్, కోటిలింగం, సాంబమూర్తి, సంపత్, హేమాద్రి, శ్రీనివాస్, చంద్రయ్య పాల్గొన్నారు.

















ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ... [illegible]

తేది: 14.08.2023

సం/- సి.హెచ్. ఆగారెడ్డి

అడ్వకేట్-నోటరీ

నక్కలగుట్ట, ఎమ్.ఓ.సెంటర్ ఎదురుగా, హన్మకొండ, హనుమకొండ జిల్లా. ఫోన్ నెంబర్: 9490380382

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీమతి చల్లా మాలతి దేవి, తండ్రి: సత్యనారాయణ రెడ్డి, ... [illegible]

Sd/- CH. AGA REDDY, B.Sc., LL.B.

Advocate Notary

Opp: NPDCL Office, Nakkalagutta.

Dt: 14-08-2023, Hanamkonda Cell: 9490380382

సంక్షిప్తంగా

బీసీ స్టడీ సర్కిల్ శిక్షణతోనే ఎస్సైగా..



కాజీపేట అర్బన్: బీసీ స్టడీ సర్కిల్‌లో అందజేసిన శిక్షణ, ప్రణాళిక ప్రకారం చదవడంతోనే ఎస్సైగా ఎంపికైనట్లు బొల్లబోయిన హేమలత తెలిపారు. హనుమకొండలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఉచిత శిక్షణ తీసుకుని ఎస్సైగా ఎంపికైన హేమలతను సోమవారం సన్మానించినట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీవీ ప్రసాద్ తెలిపారు.

సాఫ్టెక్ కంప్యూటర్స్‌లో ఉచిత శిక్షణ

హన్మకొండ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిరుపేదలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు సాఫ్టెక్ మేనేజింగ్ డైరెక్టర్ మధుమిత దండే తెలిపారు. హనుమకొండ కిషన్‌పురలోని జీఎంఆర్ కాంప్లెక్స్, సుబేదారి అదాలత్ సమీపంలోని సాఫ్టెక్ బ్రాంచీల్లో 200 మందికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె ఒక ప్రకటనలో వివరించారు. రూ.5 వేల విలువ గల కంప్యూటర్ కోర్సును పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వివరించారు. అడ్మిషన్ల కోసం సాఫ్టెక్ కంప్యూటర్స్ కార్యాలయాల్లో లేదా 92468 99300, 92468 99302 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నేడు కవి సమ్మేళనం, ముషాయిరా

హన్మకొండ కల్చరల్: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మత సామరస్యం, జాతీయ సమైక్యతకు ప్రతీకగా గంగా, యమున, తెహజీబ్ పేరుతో కవి సమ్మేళనం, ముషాయిరా నిర్వహించనున్నట్లు వరల్డ్ పీస్ సొసైటీ వ్యవస్థాపకులు మహమ్మద్ సిరాజుద్దీన్, రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు హనుమకొండ పద్మాక్షి దేవాలయం రోడ్డులోని డాక్టర్ జగదీష్‌బాబు ఆస్పత్రిలో నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత డాక్టర్ అంపశయ్య నవీన్, డాక్టర్ జగదీష్‌బాబు అతిథులుగా పాల్గొంటారని, ఆసక్తిగల కవులు, రచయితలు, సాహితీవేత్తలు పాల్గొనాలని కోరారు.

గ్రానైట్ లారీల రాకపోకలతో ఇక్కట్లు

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ బృందావన్ కాలనీ మీదుగా ప్రతిరోజు రాత్రి వేళల్లో గ్రానైట్ లోడ్ లారీలు రాకపోకలు సాగిస్తున్నాయని, దాంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. సమస్యను పరిష్కరించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు.

శాంతియుత సమాజానికి పాటుపడాలి

న్యూశాయంపేట: దేశంలో జరుగుతున్న విద్వేష రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలని, శాంతియుత సమాజం కోసం ప్రతీఒక్కరు పాటుపడాలని జమాతే ఇస్లామీ హింద్ సెంట్రల్ అడ్వైజరీ కౌన్సిల్ మెంబర్ ముజ్‌తబా ఫారూఖ్ పిలుపునిచ్చారు. నగరంలోని చింతల్‌లో పలు ఎన్‌జీఓ సంఘాలు, జమాతే ఇస్లామీ ప్రతినిధులు, ఉర్దూ, తెలుగు దినపత్రికల ప్రతినిధులతో సోమవారం ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జేఐహెచ్ ప్రతినిధులు అజారుద్దీన్, ఖాలీద్ సయిద్, అబ్దుల్ హన్నన్, ఉమర్ ఫారూఖీ, తదితరులు పాల్గొన్నారు.

పరపతి సంఘాలతో ఆర్థిక పుష్టి



హసన్‌పర్తి: పరపతి సంఘాలతో ఆర్థిక పరిపుష్టి సాధ్యమని పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. హసన్‌పర్తిలోని శ్రీవినాయక పరపతి సంఘం 20 వార్షిక సమావేశం బాలాజీ గార్డెన్‌లో ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఒక్కో సభ్యుడికి 10గ్రాముల చొప్పున బంగారు నాణేన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అహ్మద్, ప్రధాన కార్యదర్శి సదానంద, కోశాధికారి నాగేందర్, గౌరవ సలహాదారుడు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు ప్రభాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

21న నాగుల పంచమి

ఖిలా వరంగల్: ఈనెల 21న వరంగల్ ఉర్సు సుభాష్‌నగర్‌లోని నాగేశ్వరస్వామి దేవాలయంలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఆర్.కమల ఒక ప్రకటనలో తెలిపారు.

దేశ రక్షణకు యువత శ్రమించాలి

ఖిలా వరంగల్: దేశ రక్షణ కోసం యువత శ్రమించాలని, ప్రతీఒక్కరు స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగస్వాములు కావాలని సామాజిక న్యాయవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్, 37వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ సూచించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వరంగల్ 39వ డివిజన్ చాణిక్య విద్యానికేతన్ హైస్కూల్ ప్రాంగణం, తూర్పుకోట పోచమ్మ దేవాలయం ప్రాంగణాల్లో వేర్వేరుగా వజ్రోత్సవ వేడుకలు, జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో బోగి సురేష్, సంగరబోయిన ఉమేష్, చందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ తిలక్‌నగర్ కాలనీలో ముద్దంగుల కొమురయ్య అనారోగ్య సమస్యతో సోమవారం మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కార్పొరేటర్ విజయశ్రీ, టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలీ, కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.





